మగవాడి
ద్వంద్వ ప్రవృత్తికి
ఆడవారి మనస్తత్వమే
కారణమా?

# ప్రేమికుడు

ఇందూరి
శ్రీకాంత్
రావు
కథ

## నాంది

'మగాడికి రెండు నాలుకలుంటా
యి.

మొదటిది.....తనకోసం

రెండవది....ఆడవారి కోసం

శ్రీనిధి

## కథనం:

"నన్ను క్షమిస్తారు కదూ?"

ఉలిక్కిపడి చూశాడతను. ఆమె నయన కాసారాల్లో బాష్ప సరోజాలు! బహుశా ఏ భార్యా భర్తల మొదటిరాత్రి కూడా, ఈ వాక్యంతో ప్రారంభమై ఉండదు. కానీ వారికి తప్పనిసరి అయింది.

భార్యను దగ్గరకు తీసుకుని ప్రేమగా చెప్పాడు "ఛ! ఏం మాటలివి? ఉదయమేగా, మన పెళ్ళి అయింది ఈ మధ్యలోనే నువ్వేం తప్పు చేశావని".

"తప్పు చేయలేదు" ఆవేదన నిండి ఉందామె.

"మరి"? ఆశ్చర్యంతో చూశాడతను.

నిశ్శబ్దం శబ్దమవుతుండగా, పశ్చాత్తాపం ప్రవాహమవుతుండగా చెప్పింది.

"మె....మ్మ...ల్ని మో....సం.....చేశాను" అని.

ఒక్కసారిగా కదిలిపోయాడతను.

మనసుకీ, మెదడుకీ మధ్య నమ్మలేని



ఛాయప్పుళ్ళు.

భార్యకీ, భర్తకీ మధ్య సన్నిహిత సందిగ్ధ కెరటం.

సరిగ్గా......

హాఁ, ఈ తొలిరాత్రికి ఆరునెళ్ళ ముందు......

** ** **

“ఐ లైక్ యూ శ్రీనిధీ”

"వెల్‌కమ్"

"అండ్......ఐ లవ్‌యూ"

"సారీ త్రిగుణ్‌గారూ! మీరంటేనే కా దు— ఏ మగాడన్నా నాకలాంటి అభిప్రాయం లేదు. కలగదు కూడా. కేవలం, మీరూ ర: కాలనీలోనే ఉంటున్నారనే చిన్న కారణంతో ఇంకా మీతో మాట్లాడుతున్నాను. ఇలాంటి అనవసర విషయాలు మాట్లాడి దాన్ని దుర్వినియోగం చేయకండి."

"ప్లీజ్— నా మాట విను— మా ఫ్యామిలీ గురించి నీకూ, నీ ఫ్యామిలీ గురించి నాకూ... .తెలుసు అలాంటప్పుడిక మన పెళ్ళికి అడ్డేమీ లేదు. నన్నర్థం చేసుకో— నా ప్రేమ గూర్చి మన పెద్దవాళ్ళకూ చెప్పి....."

"బస్! ఆపండిక!! రెండేళ్ళ క్రితం మా బావకూడా, మా అక్కకి ఇలాంటి ప్రేమకబుర్లే చెప్పి పెళ్ళి చేసుకుని, కట్నంకోసం ఇప్పుడు పెడుతున్న క్షోభ చాలు—ఇవన్నీ చూస్తూ, చూస్తూ.....నేను కూడా మరో మగాడి 'ప్రేమ యజ్ఞానికి' బలిపశువునవలేను."

"నో! నీ అభిప్రాయం తప్పు శ్రీనిధీ— నేను మీ బావలాంటి వాడిని కాదు—నన్ను నమ్ము నిన్ను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను— నీ కోసం......"

"వద్దు! మరేమీ చెప్పొద్దు— ఇక ముందు కూడా ఇ: ప్రేమగోల తప్ప మరింకేదైనా చెప్పగలిగితేనే నాతో మాట్లాడండి....లేదా.. ...గుడ్‌బై ఫరెవర్".

శిలలా నిలబడిపోయాడు త్రిగుణ్—ప్రేమించిన వారి తిరస్కారం కన్నా శాపం లేదేమో అనిపించే దృశ్యం—ఆమె కనుమరుగయ్యే వరకూ అలాగే ఉండిపోయాడు. అరనిమిషం తర్వాత అతని పెదాలపై చిరునవ్వుతోబాటే మదిలో ఓ వాక్యమూ మెదిలింది.

'నిజమైన ప్రేమంటే.....ఎదుటివారి ప్లస్‌పాయింట్స్‌నే కాదు—మైనస్ పాయింట్స్‌ని కూడా ప్రేమించగలగడం' అని పటం ప్రియా! నేనూ, నువ్వూ, 'మనము'వడానికి ....ఒక్కనీ బాధల్నే కాదు— నీ బంధువుల్ని సైతం ప్రేమించగలను అందుకే.

'ప్రేమను ప్రేమించు ప్రేమకై— కాదు!

ప్రేమను ప్రేమిస్తాను......శ్రీనిధికై'

—

***   ***   ***   ***   ***

"నాకు ఇద్దరే సంతానం. పెద్దమ్మాయి వాసంతి. రేండేళ్ళ క్రితమే ప్రేమ వివాహం చేశాను. ఆయనే మా అల్లుడు శేఖర్— ఇక పెళ్ళికి మిగిలింది .....శ్రీనిధే!" త్రిగుణ్ తండ్రి విశ్వనాథంతో చెబుతున్నాడు రామారావు.

చిన్నగా నవ్వాడు విశ్వనాథం "నాకు మాత్రం కూతురైనా, కొడుకైనా త్రిగుణ్ ఒక్కడే....రామారావుగారూ! మా వాడే మీ అమ్మాయిని ఇష్టపడి, మాతో చెప్పాడు. దాంతో మేం శాస్త్రిగారి ద్వారా సంప్రదించి వచ్చాం. ఇక మీ అమ్మాయికి నచ్చి, వారిద్దరూ కల్సి గ్రీన్ సిగ్నలివ్వడమే తరవాయి."

ఆ హాల్లోనే, తల్లి, అక్కయ్యల పక్కనే కూచుంది శ్రీనిధి. వారికెదురుగా త్రిగు.

గ్, అతని తల్లి, తండ్రీ; మరో వేపు సోఫాలో రామారావూ, శేఖర్....ఇంకో వైపు న శాస్త్రులుగారూ కూర్చుని వున్నారు.

అక్కడ అందరిలోకీ భిన్నంగా ఉన్నది... శ్రీనిధి ఒక్కతే! ఈ పెళ్ళిచూపుల ఘట్టం....ఆమెకు కంపరాన్నే కలిగిస్తోంది. తప్పనిసరై ముళ్ళపై ఉన్నట్టుగా ఉంది. హరాం క్రితం, తనని ప్రేమించానని చెప్పి, తను తిరస్కరించడంతో, ఏకంగా ఈ దారిలో వచ్చిన త్రిగుణ్ ని చూస్తుంటే చెప్పలేని కోపంగా వుంది. లేచి నిలబడి 'నేని పెళ్ళి చేసుకోను గాక చేసుకోను' అని అరిచి చెప్పాలన్న కోరికని బలవంతాన అణుచుకుం టోంది. తననిలా కూచోబెట్టి వారు మా ట్లాడుతున్న మాటలు భరించలేకపోతోంది. కాని. వారందరి ముందు ఏమీ చెప్పలేని స్థితి.

అప్రయత్నంగా ఒకసారి తలెత్తి శేఖర్ కేసి చూసింది. ఇంటల్లుడి హోదాలో, చాలా హుందాగా కూర్చుని ఉన్నాడు. అలా బావని

చూసిన వారెవరూ డబ్బుకోసం అక్కని చిత్రహింసలు పాలు చేస్తున్నాడని అనుకోరు 'మనీ ఎనిమల్' కసిగా అనుకుంది.

కాసేపాగి శాస్త్రులు, త్రిగుణ్ నడిగారు "బాబూ! అమ్మాయితో ఒంటరిగా ఏమైనా మాట్లాడ్తావా?" అని.

ఒకసారి శ్రీనిధికేసి చూసి, చిరునవ్వు తో చెప్పాడతను "లేదు అయినా, తన గురించి అన్నీ తెలిసే ఇష్టపడే కదా ఈ పెళ్ళిచూపులకొచ్చింది అలాంటప్పుడు ఇంకా మాట్లాడేందుకేముంటుంది?"

అంతా సవ్వేసారా మాటలకి ముఖ్యంగా రామారావు కూతురును పెరుక్కుంటూ ఇలా సంబంధం రావడం ఆయనకు చాలా సంతోషం కలిగిస్తోంది. పైగా, తన కాలనీలో నే ఉండే విశ్వనాథంగారే కావడం, మరీ శుభకరంగా అనిపిస్తోంది.

ఆగలేకపోయింది శ్రీనిధి ఒక్కసారిగా లేచి నిలబడి "కానీ....నేను మీతో

## పెళ్ళి చిత్రం

మధ్యప్రదేశ్‌లో పంగజార్ అన్న గ్రామంలో ఇటీవల ఓ విచిత్రమైన పెళ్ళి జరిగింది. ఒక యువతి ఒకేసారి ఇద్దరు యువకుల్ని వివాహం చేసుకుంది. వధువు క్రిస్టియన్, వరుల్లో ఒకరు హిందువు, మరొకరు ముస్లిం. ముగ్గురు మూడు మతాలకు చెందిన వారయినా వీరి దాంపత్యం ఎంతో హాయిగా సాగుతోందట! వెరీగుడ్!



– [illegible]

మాట్లాడాలి'' త్రిగుణ్ నే సూటిగా చూస్తూ చెప్పింది. ఆ గొంతులో ఎలాంటి సంకోచమూ లేదు.

ఉలిక్కిపడ్డారందరూ శ్రీనిధి ఈ వాక్యం ఎవరూ ఊహించనిది.

రామారావు మొహం పాలిపోయింది. కూతురు తనంతటా తానుగా అలా చెప్పడం కోపం కలిగించింది. విశ్వనాథం, ఆయన భార్యా, శాస్త్రులూ, శేఖర్ విస్మయంగా చూసారు ఏ మాట్లాడతుందాతనితో?

త్రిగుణ్ పెదాలపై చిరునవ్వు చేరింది. 'నాకు ఇష్టం లేదని చెప్పాక కూడా ఈ తతంగమంతా ఏమిటని' అడుగుతుంది కాబోలు.

వెంటనే చెల్లెలిని పెరట్లోని బావి వద్దకు లాక్కుపోయింది వాసంతి విసురుగా ప్రశ్నించింది. ''ఏం? నీకు పిచ్చేమైనా ఎక్కిందా? ఆ అబ్బాయి స్వయంగా నిన్ను ఇష్టపడి, ప్రేమించి నీకోసం వస్తే, నువ్వు ప్రవర్తించాల్సిన పద్ధతి ఇదేనా? అంటూ.

''ప్రేమించాడా?'' కోపాన్నాపుకోలేకపోయింది శ్రీనిధి. ''ఎవర్ని? నన్నా లేక నన్ను పెళ్ళి చేసుకుంటే వచ్చే కట్నం డబ్బునా?''

''శ్రీనిధీ'' నిర్ఘాంతపోయింది వాసంతి.

అదే ఆవేశంతో అంది శ్రీనిధి ''ఏం? బావ కూడా ఇలాగే చెప్పి, నిన్ను పెళ్ళి చేసుకున్నాడుగా? మరి ఇప్పుడు నీ పరిస్థితేమిటి? ఇప్పుడా హాల్లో, అల్లుడి హోదాలో కూచున్న నీ భర్తతో నువ్వు సుఖంగా ఉన్నావా? పుట్టింటి నుండి డబ్బు తెమ్మంటూ, నిన్ను ఆ మహానుభావుడు పశువును బాదినట్టు బాదడం లేదూ? బ్రతికున్న శవంగా మార్చడం లేదూ?''

శిల్పంలా నిలబడిపోయింది వాసంతి తన వద్ద జవాబులేదని ఆమెకు తెలుసు.

''ఏం మాట్లాడవేం?కట్నం లేని 'ప్రేమపెళ్ళి' అంటూ ఆరాటంగా, సంతోషంగా మీ పెళ్ళి చేశాడు...నాన్న కానీ ఇప్పుడు? ఎన్నిసార్లు ఆ పెద్దమనిషి నిన్ను డబ్బుంకోసం ఇక్కడికి పంపలేదు. పెళ్ళిలో కట్నం ఇవ్వలేదనే పేరుతో ఏపి రాత్రైనా నిన్ను బాదకుండా ఉన్నాడా? రాక్షసుడిలా చిత్రహింస చేయకుండా ఉన్నాడా? ఇలాంటి నీ ప్రేమ సంసార నరకాన్ని ప్రత్యక్షంగా చూస్తూ, ఇంకా నన్ను పెళ్ళి చేసుకోమంటావా? మరో మగాడి దౌర్జన్యానికి బలవమంటావా? చెప్పక్కా చె...ప్పు''.

చెల్లెలుకే జవాబు ఇవ్వలేకపోయింది వాసంతి. ఆ మాటల్లో అసత్యమేమీ లేదు. తన భర్త ప్రవర్తన ఒకసారి చూస్తే.....మగజాతిపైనే అసహ్యం పుడుతుంది కానీ.....ఒక్క తన భర్త కారణంగా చెల్లెలు పెళ్ళి చేసుకోకుండా ఉంటుందా?

''అందుకే అక్కా! నేను పెళ్ళి చేసుకోను ఆడది పెళ్ళవకపోతే చచ్చిపోదు. అసలు.....'' తల్లి రావడంతో సడన్గా ఆగిపోయింది శ్రీనిధి.

తనపై తల్లికి కోపం వచ్చిందని గ్రహించింది నీతో వంటరిగా మాట్లాడ్డం ఇష్టమేనట '' అంటూ.

తనపై తల్లికి కోపం వచ్చిందని గ్రహించింది శ్రీనిధి అంతేకాదు అందరి కోపానికి

కూడా సెంటర్‌పాయింట్ తనే అయిందని కూడా తెలుసు కానీ తప్పదు.

హాల్‌లోకి నడుస్తూ చెప్పింది శ్రీనిధి "నా జీవితం నా ఇష్టం నాపట్ల బాధ్యత ఉంటే సలహా ఇవ్వండి అంతేగాని, పెళ్ళికి నన్నెవరూ బలవంతం చేయకండి" అని.

కళ్ళొత్తుకుంటున్న తల్లిని దగ్గరకు తీసుకుంది వాసంతి ఆనందాన్నివ్వాల్సిన ఈ పెళ్ళిచూపులు, కన్నీళ్ళివ్వడం వారు భరించలేకపోతున్నారు.

... ... ... ...

"మన పిల్లల గురించి ఏమైనా మాట్లాడాలా?"

కొంటెగా నవ్వుతూ సంభాషణ ప్రారంభించాడు త్రిగుణ్.

కోపంగా చూసింది శ్రీనిధి అతని నవ్వు, మాటలూ ఆమె భరించలేకపోతోంది. ఆ రోజున తను 'కాదన్నా'క కూడా ఇలా పెద్దల ద్వారా పెళ్ళిచూపుల దాకా వచ్చిన అతనంటే కలుగుతున్న కోపాన్ని బలవంతాన ఆపుకుంటోంది.

ఇరువురూ డాబాపై ఉన్నారు. మిగతా వారందరూ క్రింది హాల్లో మాట్లాడుకుంటున్నారు. వారి గొంతులు ఇక్కడికి చాలా అస్పష్టంగా వినబడుతున్నాయి.


అరనిమిషమాగి "మీకేం కావాలి?" సూటిగా ఒకే ఒక ప్రశ్నవేసింది శ్రీనిధి.

"నువ్వు" అంతే సూటిగా వెంటనే చెప్పాడు త్రిగుణ్.

"కాదు" ఉన్నట్టుండి ఆవేశంగా అందామె. "కావాల్సింది నేను కాదు. ఒకవేళ ఈ తతంగం అంతా జరక్కముందే నేను మిమ్మల్ని ప్రేమిస్తే....నా శరీరం కావాల్సి ఉండేది. ఇక ఇప్పుడు పెళ్ళి వరకూ వచ్చాం గనక....కట్నం పేరిట డబ్బు కావాలి."

"శ్రీనిధీ" విస్తుపోయాడు త్రిగుణ్.

కటువుగా మళ్ళీ చెప్పింది. "యస్! నా అభిప్రాయం నిజం!! మీ మగాళ్ళు ప్రేమించడానికి కారణాలు రెండే రెండుంటాయి. ఒకటి ....కోరిక, రెండు......డబ్బు."



వాతావరణం ఒక్కసారిగా బరువెక్కింది. ప్రేమపట్ల, మగాడిపట్లా ఆమె ఏర్పరుచుకున్న భావానికి ఏం చెప్పాలో తోచలేదతనికి. వీస్తున్న చల్లని గాలి వేడిగా తోస్తోంది. దూరంగా కనబడుతున్న ఆకాశం కూడా... తనలాగే...బరువుగా...బాధగా.

"మీ లాగే, రెండేళ్ళ క్రితం....మా బావ కూడా, అక్కతో ఇలాగే ప్రేమ పేరు చెప్పి, పెళ్ళి చేసుకున్నాడు." ఆమె గొంతు జీరబోయింది. "తీరా పెళ్ళయ్యాక.....కట్నం కోసం అక్కని చిత్రహింస పెడుతున్నాడు. ప్రతిరాత్రి కొడ్తాడు....వేధిస్తాడు. ఆమెని రక్షించుకోవడానికి......ఇప్పటి వరకూ ముప్ఫయివేలు ఇచ్చాం. ఆ పిశాచిని తృప్తిపర్చడానికి ఇంకా ఎంత ఇవ్వాలో తెలీదు. నిజానికి మీ మగాళ్ళంతా ఒక్కటే లేదా ఉన్నవల్లా....ఒక్క రూపులోనే."

"కాదు కాదు" స్థిరంగా చెప్పాడు త్రిగుణ్. ఆ గొంతులో ఆమె పరిస్థితి అర్థం చేసుకున్న సానుభూతి ఉంది. "నువ్వు చాలా పొరబడుతున్నావు. అందరూ మీ బావలా ఉండరు. ముఖ్యంగా నేను నాకు డబ్బు వద్దు శ్రీనిధీ! నువ్వే కావాలి. ఎస్ ఆస్తులేవీ వద్దు నీతో జీవితమే కావాలి. ఐ వాంట్ యూ....ఐ నీడ్ యూ.....అండ్ ఐ లవ్ యూ....శ్రీనిధీ....ఐ లవ్ యూ."

మొట్టమొదటిసారి ఆశ్చర్యంగా చూసిందామె. అతను ప్రేమ, పెళ్ళి తప్ప మరొకటి మాట్లాడడం లేదు. అయితే, అతని మాటలకూ, ఆ గొంతులోని నిజాయితీకీ తనలో ప్రారంభమైన సంచలనాన్ని బయటపడనీయక "లవ్" చిన్నగా నవ్వింది. "ఈ లెఖ్ఖన మీ సీరియల్ నెంబర్ వందపైనే ఉంటుంది."

ఒక్కసారిగా రక్తం చిమ్మిందతని ముఖంలోకి. దెబ్బతిన్నట్టుగా చూశాడా మాటలకు. వాక్యం పూర్తి చేసింది శ్రీనిధి "ఎందుకంటే....నన్ను చాలామంది ప్రేమిస్తున్నారు. ఈ కాలనీలో, బస్టాప్ల్లో, మార్కెట్లో....ఒక్కచోటేమిటి? నాతో పరిచయం లేకపోయినా, నన్ను చూసిన ప్రతీ మగాడు నన్ను ప్రేమిస్తాడు. అందులో పదోక్లాస్ కుర్రాడి నుండి .....అరవయ్యేళ్ళ ముసలాడి వరకూ అంతా ప్రేమించే వారే. వీరందరి ప్రేమను ఏం చేసుకోవాలో తెలీక ఉక్కిరిబిక్కిరి అవుతున్నాను ఇక మీరు ప్రేమిస్తున్నానంటే......"

"వారందరిదీ ప్రేమకాదు" ఆవేశంగా ముందుకొచ్చి చెప్పాడు త్రిగుణ్. తన ప్రేమను పరీక్షిస్తున్నట్టుగా ఉన్న ఆమె మాటలు అతన్ని వివశుణ్ని చేస్తున్నాయి. "అది కోరిక. ...జస్ట్ అపోజిట్ సెక్స్ ఎట్రాక్షన్ బయలాజికల్ నీడ్ వారు శరీరంతో శరీరాన్ని, శరీరం కోసం ప్రేమిస్తారు, కామిస్తారు. కానీ నేను .....మనసుతో....వ్యక్తిత్వాన్ని జీవితం కోసం ప్రేమించాను, పూజించాను" ఆ గొంతులో ఏ విధమైన కాంప్లెక్సూ లేదు. అదే అతనికున్న వరం. ఆమెనే సూటిగా చూస్తూ ముగించాడతను.

"యు నో శ్రీనిధీ! సూర్యుణ్ని ప్రకాశమెంత ప్రేమిస్తుందో, పువ్వుని తావి ఎంత ప్రేమిస్తుందో, చంద్రుణ్ని వెన్నెలెంతగా ప్రేమిస్తుందో నిన్నంతగా నేను ప్రేమిస్తు

న్నాను."

ఒక్కసారిగా కదిలిపోయింది శ్రీనిధి. మనసుకీ, మెదడుకీ మధ్య నున్న నిస్పృహా వారధి ఏదో భావం మనసుని తాకి ఝళఝళమంటులా కదిలి....హే ప్రభూ! అది దాష్టీకి నా కళ్ళని దాటకుండా చూడు స్వామీ!! ఇన్ని రోజులూ తన బాధనే చూసి, మనోక్షోభ ఏర్పడుతున్న తేలిక భావానికి పరాకాష్ఠలాంటి స్థితి.

ఒకసారి తలెత్తి అతన్ని చూసింది శ్రీనిధి. ఉద్వేగంగా నిలబడి ఉన్నాడు. అతడేమంత అజానుబాహువు కాదు. ఎంగా అందగాడు కాదు. కానీ, మనస్ఫూర్తి న కళ్ళూ, మాటల్లో నిజాయితీ గలవాడు అలాగని మనిషినంతా పరిచిన ఇష్టంగా.... గోల్డ్ ఫ్రేము లేదు. మొహంలో అక్కడా, నిలువెత్తు ధైర్యంలో వ్యక్తిత్వంగా ఉన్నాయి. అతను తనవైపుగా చూడటంతో, తల్లో న మార్పులు మరిగాయి.

"నన్ను నువ్వు క్షమించవ్" అన్నాడు భంగపడుతున్నా చెప్పాడతను. "మీ బాధ మీ అక్కని పీడించినట్టు తప్పుకోసం నిన్ను బాధించే కుసంస్కారిని కాదు. నిన్ను కన్విన్స్ చేయడం లేదు. నీ అభిప్రాయాన్ని ఇంత బాహాటంగా చెప్పగలిగే నువ్వు, మనస్ఫూర్తిగా, నా జీవితం సాక్షిగా నిన్నే ప్రేమిస్తూ, పెళ్ళి చేసుకోవాలనుకుంటున్న నా ఆవేదనని కూడా అర్థం చేసుకో ప్లీ....జ్."

రెండు చేతులూ చాచి పిలిచి అడి నిలబడింది శ్రీనిధి. అతని పిల్లలాంటి అమెను కదిలించివేస్తోంది. ప్రపంచంలో ప్రేమ తప్ప, మరేదీ చూడని త్రిస్తాన్ని న్ని పిల్లవంటిత భావం....అమెను పిచ్చి దానిగా చేస్తోంది. సంపూర్ణ ప్రారంభమై ంది. అది తనను అంకితమయ్యే చేసేదేనని అమె నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు బాధపడినప్పుడు, వేదనను అనుభవించినప్పుడు. కానీ, ఎవరి ఆ స్థితి ప్రవేశించవ లేదు.



## అప్పు

"మాడు బాబూ! మీ నాన్నగారు ఇంట్లో వున్నారా?" అడిగాడో పెద్దమనిషి

"మీరు అప్పు ఇవ్వడానికి వచ్చారా? అప్పు తీసుకోడానికి వచ్చారా?" ఎదురు ప్రశ్నించాడు కుర్రాడు.

"ఎందుకు బాబూ?"

"అప్పు ఇవ్వడానికైతే ఉన్నట్టు, అప్పు తీసుకో డానికైతే లేనట్టు చెప్పమన్నారండి మా నాన్నగారు" వివరించాడు అబ్బాయి.

–విన్ని (గోదావరిఖని)

"మీకు నాపై ఉన్న ఎనలేని ప్రేమకు కృతజ్ఞురాలిని" ఆమె గొంతు స్వల్పంగా వణకసాగింది. తన ఈ వాక్యాలకి ఎంత శక్తి ఉందో ఆమెకు తెల్సు...."కానీ....నేను దురదృష్టవంతురాల్ని, శాపగ్రస్తురాల్ని మీ ప్రేమ కుసుమాన్ని తాకడానికి కాదు, కనీసం....చూడడానికి కూడా అర్హత లేనిదాన్ని."

ఉలిక్కిపడ్డాడు త్రిగుణ్ ఏదో అపశ్రుతి అతని హృదయంలో ప్రవేశించింది. ఆగలేక ఉద్రిక్తుడై ....ఏం?" ఊపిరి బిగించి ప్రశ్నించాడు.

నిరాసక్తమై చెప్పిందామె ఆమె కంఠంలో ఆవేశం, తేలిక భావాలు లేవు. బాధ, ఆలోచనలే ఉన్నాయి. "ప్రతి ఆడదీ....తను కాబోయే భర్తకి తనే మొదటి స్త్రీ కావాలని కోరుకున్నట్టే, ప్రతి మగాడూ తను చేసుకోబోయే భార్యకి తనే మొదటి పురుషుడు కావాలనుకుంటాడు. కాని....కాని..."

ఉద్విగ్నతను ఆపుకోలేని అతను "ముందే ఏవరినైనా ప్రేమించావా?" గబుక్కున అడిగాడు.

"లేదు".

"మరెవరితోనైనా పెళ్ళి నిశ్చయమైందా?"

"కాదు".

"మరేమిటి?"

"నాకిది వరకే పెళ్ళయింది."

ఎలక్ట్రోక్యూట్ అయినట్టు బిగుసుకుపోయాడతను. తలలో వేయి జలపాతాల హోరు మనసుకీ, మెదడుకీ మధ్య పెద్ద విస్ఫోటనం

"నో" బిగ్గరగా అరవాలన్న ఆవేదనా వెల్లువకి పెదవులు ఆనకట్టగా వేసినా, హృదయంలోని విచలితాన్ని ఆపుకోలేక పోయాడు.

"అయాంసారీ" వదుల్తున్న గులాబీ మొక్కకున్న ముల్లును చూస్తూ చెబుతున్న ఆమె గొంతు రుద్ధమైంది. "సరిగ్గా, ఆరేళ్ళ క్రిందటే నా వివాహం అయింది. మంచంపై చావుకి దగ్గరైన మా తాతయ్య ఆఖరి కోరిక తీర్చడం కోసం మా మేనమామతో నా పెళ్ళి జరిపించారు. సంసారం, జీవితం తెలిని వయస్సులోనే జరిగిన ఆ పెళ్ళి, నా భవిష్యత్తునే మార్చేసింది. నన్ను శాపగ్రస్తురాలిగా చేసింది" కళ్ళు తుడుచుకుందామె.

కదిలి, కరిగిపోయాడు త్రిగుణ్. ఆమె బాధాకరగతం అతన్ని వివశున్ని చేసింది. ఇప్పుడతనికి తన ప్రేమా, పెళ్ళి గుర్తు రావడం లేదు. కాసేపటి తర్వాత తేరుకుంటూ ప్రశ్నించాడు "చెప్పు ఇప్పుడతను ఎక్కడున్నాడు మీ ఇద్దరూ ఎందుకు విడిపోవాల్సి వచ్చింది?"

విభ్రమమైన చూసిందామె. ఇంత త్వరగా నిర్ణయం తీసుకున్న అతను....

ప్రేమకు నిర్వచనంలా చెప్పాడు త్రిగుణ్ "నన్ను మంచి స్నేహితుడిలా భావించి... అన్నీ చెప్పు ఏ పరిస్థితిలో మీరు విడిపోయినా సరిచేసి, తిరిగి మీ సంసారాన్ని నిలిపే పూచినాది. నాకు నువ్వు తృప్తిగా జీవించడం కావాలి. నిన్ను పెళ్ళి చేసుకునే అదృష్టం నాకు లేకపోయినా ఫరవాలేదు నువ్వు ఆనందంగా ఉండడానికి నేను ఒక కారణమ

వగలిగితే చాలు.''

గుండెలో సంద్రమవుతున్న ఆర్తిని తట్టుకోడానికి పిడికిళ్ళు బిగించిందామె. అతని మాటలకు...ఏదో కదలిక ప్రేమై, ప్రపంచమై, విశ్వమై....సృష్టినంతా పరుచుకున్న దివ్యానుభూతి ఎంతో బలవంతాన మాటలు పేర్చి చెప్పగలిగిందామె ''అ...త...ను లేరు చనిపోయి.....నాలుగు సంవత్సరాలైంది.''


అదృశ్య కర్కశ హస్తబలమైన ఘాతం తగిలినట్టు విలవిలలాడుతున్న అతన్ని చూడకుండా చెప్పుకుపోయిందామె. ఆ గొంతులో వేదాంతం అంతకుమించి నిరాశ, నిస్పృహలు

'' పెళ్ళికి నిర్వచనం తెలీకుండానే విధవనైన నన్ను...సమాజం చాలా హేళన చేసింది. నష్టజాతకురాలు అనే ముద్రవేసింది. అందుకు, ముందున్న చోటి నుండి ఇక్కడకు మారాల్సి వచ్చింది. బతికుండగానే మనిషిని పొడుచుకు తినేసే, మెదడుని, కాకుల నుండి తప్పించుకోవడానికి నేను, క....న్యలా మారాల్సి వచ్చింది. నిజానికి, బొట్టూ...పూలూ...జీవితం, ఇవరకు స్త్రీత్వం ఏవీ......ఏవీ నాకు లేవు. కానీ, భౌతికంగా ఉన్నట్టే నటిస్తున్నాను. అలాంటి నన్ను ప్రేమించాననీ, పెళ్ళి చేసుకోవాలనీ; మీ జీవితాన్నంతా శీలం కూడా లేని నాపై ప్రేమగా దాచుకుని వచ్చిన మీకు, నా గతం చెప్పక అన్యాయం చేయలేను.''

మెల్లిగా తలెత్తిందామె అతను తనను చూడడం లేదు అతనిలో అల్లకల్లోలం చెలరేగుతోందని మాత్రం గ్రహించింది. మళ్ళీ అర్థింపుగా చెప్పింది.

''......నాతో పెళ్ళయితే, ఆ పాపానికి మీరు జీవితాంతం బాధపడాలి. ప్లీజ్! నేనెందుకు చెబుతున్నానో అర్థం చేసుకోండి మీరు మంచి జీవితముంది నాలాంటి దురదృష్టవంతురాలికన్నా, మీరు పెళ్ళి చేసుకోవడానికి చాలా మంది అమ్మాయిలు దొరుకుతారు నన్నిక మరచిపోండి నాపై ప్రేమను త్రుంచే......''సడన్‌గా అయిన శబ్దానికి వెనుతిరిగిందామె.

## మహిళల బ్యాంక్



మేనేజర్ మొదలు అటెండర్ వరకూ అందరూ మహిళలే ఉద్యోగినులుగా నియమించబడిన మొదటి మహిళా బ్యాంక్ ప్రపంచం మొత్తంగా ప్రారంభించబడింది మన భారతదేశంలోనే అన్న నిజం మీకు తెలుసా? బెంగుళూర్ సిటీలో శేషాద్రిపురంలో సిండికేట్ బ్యాంకు వారు లేడీస్ సిండికేట్ బ్యాంక్‌ను 1962లో ప్రారంభించారు. ఈ బ్యాంక్ ఉద్యోగినులు మొత్తం ఆరుగురు. ఈ బ్యాంక్‌లోని వేలాది మంది ఖాతాదారుల్లో ఎక్కువశాతం మంది కూడా మహిళలే కావడం విశేషం.

— రజనీ శకుంతల

హృదయంలో ప్రళయమేరేగిందో, మెదడులో సునామీ మెదిలాడో తెలీదు ఫలితం మాత్రం....

.....అ...త...ను....వె....ళ్ళి....పో....తు...న్నా...డు!

మెల్లు దిగుతున్న త్రిగుణ్ కి వినబడింది. "ప్లీజ్ త్రిగుణ్‌గారూ! నన్ను ప్రేమించానన్న మీ భావి జీవితం సుఖంగా ఉండాలనే నాగరం చెప్పాను. దయచేసి, మా వాళ్ళము ందు, మీరు నన్ను పెళ్ళి చేసుకోలేక పోవడానికి కారణం మాత్రం...నన్ను చేయకండి మీకు దండం పెడ్తాను."

సమాధానంగా, మళ్ళీ కదిలిన అతని వెనుక భాగమే కనబడ్తోంది.

శ్రీనిధి చేతులు....దాదా గోడంపై దిగుసుకున్నాయి. పెదాలపైకి విన్ననవ్వు చేరుకుంది.

'ప్రేమా!

వస్తూ, వస్తూ వసంతాన్ని తెస్తావు కాని ఒక్క గాలివానతే, వెళ్తూ...వెళ్తూ స్మశానాన్ని మిగుల్చుస్తావేమో?

నీకన్నా కర్కశమైందీ, నిరుపయోగమైంది జీవితంలో ఏదీ లేదు నిజం!

నిన్ను ప్రేమించేకన్నా, స్వార్థాన్ని ప్రేమిస్తే, కాసేపు సంతోషమైనా ఇస్తుంది!!'

** ** **

"... నా కడుపున పుట్టి చెడబుట్టావే"

అసహ్యంతో కూతురుని చూశాడు రావారావు. "నిన్నే ప్రాణంలా ప్రేమించి, పెళ్ళి చేసుకోవాలని ఎంతో ఉత్సాహంగా ఎచ్చిన ఆ అబ్బాయి, నీతో దాదాపై మాట్లాడాక ...ముభావంగా వెళ్ళిపోయాడు. కాదు! నీకు కూతురుని సంస్కారంగా పెంచడం కూడా రాదని చెప్పుతో కొట్టి మరీ వెళ్ళిపోయాడు. ఇంకేముంది? దానిపైన కూడా అతనితో 'నాకు ప్రేమ, పెళ్లి అంటే అసహ్యం' లాంటి మాటలే చెప్పి ఉంటావు. కనీసం హోల్లోకొచ్చాక లక్ష్మి, తండ్రులతో కూడా ఏమీ మాట్లాడక...ముభావంగా వెళ్ళిపోయాడు ఛీ...ఛీ..."

మంచం మధ్యలో....మోకాళ్ళపై తల ఆనించి కూచుని ఉంది శ్రీనిధి.

తల్లి మాటలకా, ఏడుస్తోందనుకున్న నవ్వొచ్చేదానికే...ముసిముసిగా నవ్వుతోంది.

"ముద్దొచ్చే దానికే ఏడుపు వస్తోందే' ఆవేశంగా అంది వాసంతి. "ఇది మనింట్లో పుట్టినందుకు అందరం కల్సి ఏడవాలి. దీన్ని కనిపెంచినందుకూ, నన్ను సంబంధమిలా మూర్ఖత్వంతో కాదంటున్నందుకూ నీతో బాటు మేం కూడా ఏడవాలి అసలు దీన్ని నా పెళ్ళెంచి చెప్పుకోక దానికే ఏడుస్తోంది."

అక్క మాటలకు ఒకసారి తలెత్తి, మళ్ళీ దించుకుంది శ్రీనిధి. ఈ స్థితిలో మాటలన్నా పెద్ద సంజాయిషీ ఇచ్చుకోదని ఆమెకు తెలుసు.

తన వంతుగా చెప్పాడు శేఖర్ "అయినా, ఏ కష్టం కానిపోవడానికి ఎందుకేం తక్కువని? అబ్బాయి చాప్తున్నాడు పైగా ఉద్యోగం కూడా చేస్తూ, రెండు చేతులా సంపాదిస్తున్నాడు. పైగా ఆ ఇంటికి ఒక్కడే సంతానం అసలు నచ్చకపోతే, ఆ ఒక్క కారణం చాలు మళ్ళీ మనసిలాంటి

సంబంధం వస్తుందా?''

'మహానుభావా! అక్కినేని, మమ్ముట్టీ తము రు, డబ్బుకోసం చిత్రహింస చేయడం కన్నా, ఇదేమీ అపరాధం 'కాదు'. శ్రీనిధి పైకే అనలేదు ఆమెకు ఒంటరిగా గడపాలను ంది. తననర్థం చేసుకునే వారి ఒళ్ళో తలపెట్టుకుని పెద్దగా ఏడవాలనుంది. ప్రే మ ముసుగులో వచ్చే....రావణాంటి, త్రిసు ణ్‌లాంటి మగాళ్ళు, ఆడవారినాకర్షించడానికి ఎంతపనైనా చేయగలరని చెప్పాలనుంది. అవకాశం వస్తే ఇలాంటి ప్రతి మగాణ్ణి షూట్ చేసెయ్యాలన్నంత ఆవేదన ఉంది. బాధ పెరిగే కొద్దీ ధరణి తన రోదనతో.... తుఫానూ, వరదయిగా మారి ప్రపంచాన్ని ముంచెత్తుతుంది. కాని తను కన్నీటిబొట్టు కూడా రాల్చలేని స్థితి ఇలాంటి 'ప్రేమకేపకు ల' కోసం ఆ తడి కూడా వ్యర్థమే.

'ఈ ప్రపంచంలో ప్రేమలేదు ఉన్నద ల్లా...డబ్బు...కోరికే మగాడి ధ్యేయం ఒక్కటే! ఆడదాన్ని శరీరాన్ని పొందడం లేదా ఆ శరీరం ద్వారా డబ్బు సంపాదించడ ం.

ఓ ఆడపిల్ల తల్లితండ్రులారా! జాగ్రత్త!!


పెళ్ళికాని మగాడికన్నా పెద్ద ప్రమాదం లేదు వాడిని నమ్మకండి.

అణుబాంబ్ కన్నా ప్రమాదకరమైన వాడు.

బాంబ్ ఒకేసారి చంపుతుంది కానీ...వా డు స్లో పాయిజన్...పెళ్ళవకముందు ప్రేమి కుడై...అయ్యాక మొగుడై...మీ కూతుళ్ళ ఆలోచనని, ప్రేమని, జీవితాన్ని చంపి, బూడిద చేస్తాడు.''

ఆలోచనంతో శ్రీనిధికి పిచ్చెక్కుతోం ది. తన మాటలు వినగానే, జవాబు కూడా ఇవ్వకుండా వెళ్ళిపోయిన త్రిగుణ్ అంటే అసహ్యం పుడుతోంది.

ఆ రాత్రి, ఆ ఇంట్లో, ఒక్క శేఖర్ తప్ప ఎవరూ అన్నం తినలేదు. శ్రీనిధి పెళ్ళి... వారికి ఒప్పుంగానే, నిజా అదే



పోయిందన్న విచారం. నిద్ర కూడా పట్టనీయలేదు ఎవరి గదుల్లో వారు భయంకర నిశ్శబ్దంతో గడిపారు.

ఒక్కొక్కసారి అంతే!

జీవితంలో ఓ భాగమైన సమస్యలే, జీవితమంత పెద్దవిలా కనిపిస్తాయి.

** ** **

ఒక సంఘటన తాలూకు ప్రభావం మరుగవడానికి, మరో సంఘటన అవసరం.

అది జరిగేవరకూ, ఆ జ్ఞాపకాలే కదిలిస్తూంటాయి. ఇపుడా ఇంట్లోనూ అంతే. పెళ్ళిచూపుల సన్నివేశం జరిగి ఒకరోజు గడిచిపోయినా, ఆ ప్రభావం వారిని ఇంకా బాధిస్తూనే ఉంది. ఇంటి మొత్తంలోనూ ముభావమే, ముక్తసరే తాండవిస్తోంది. మనుషుల మధ్య అగాధమేదో ఏర్పడిన భావం.

సరిగ్గా....మధ్యాహ్నం జరిగింది ఇంకో సంఘటన. చాలా ముఖ్య సంఘటన. రెండు గంటల వేళ, బయటినుండి ఇంట్లోకి వచ్చాడు రామారావు.

మామూలుగా కాదు. సంతోషంతో తుఫానులా...పెద్దకెరటంలా దూసుకొచ్చాడు. ఇంట్లోకి అడుగుపెడుతూనే "శుభవార్త! అందరూ రండి"!! బిగ్గరగా అరిచాడు. ఆయన మొహం ఆనందంతో వెలిగిపోతోంది. దాన్ని దాచుకోలేక పోతున్నాడు కూడా.

ఆశ్చర్యంగా ఆయన్నే చూస్తూ...హాల్ మధ్యకి చేరుకున్నారందరూ. ఊపిరిబిగించి, చిన్నపిల్లాడిలా గొంతె చెప్పాడాయన "రః పెళ్ళికి వారు ఒప్పుకున్నారు" అని.

శ్రీనిధి చేతిలోని పుస్తకం జారిపోయింది. తనని ముద్దుపెట్టుకుంటున్న తల్లి, ఆనందంగా కౌగిలించుకున్న అక్క, నవ్వులతో 'కంగ్రాట్స్' చెప్పిన బావా ఆమెకు వినిపించడం లేదు, కనిపించడంలేదు.

వామనుడి నుండి విశ్వరూపం దాల్చిన విష్ణుమూర్తిలా త్రిగుణ్ కనిపిస్తున్నాడు. తను వంచకుడూ, ప్రేమ కీచకుడూ అని ముద్రలు వేసిన త్రిగుణ్ తన అణువణువూ అసహ్యాన్ని నింపుకున్న త్రిగుణ్.

ఇందాకే బయట విశ్వనాథంగారు కలిసారు. రః ఉదయమే ఆ అబ్బాయి తండ్రికి చెప్పాడుట. 'నాకు రః సంబంధం ఇష్టమే. ఆ అమ్మాయిని తప్ప మరెవరినీ నేను పెళ్ళి చేసుకోను' అని."

ఇంకా చెప్పుకుపోతున్న తండ్రిగొంతు. ...తన ఉనికే శ్రీనిధికి నమ్మశక్యం కావటం లేదు. నిమిషం క్రితం ఉన్న స్థితినీ, ఇప్పుడు తండ్రి తెచ్చిన వార్తతో ఏర్పడిన సంతోష వాతావరణాన్ని...ఆమె అనుభవించడం లేదు.

బాధ గుండెను పిండేసే ఏదో వేదన.

నమ్మలేని. నమ్మరాని మోహనా కెరటం ఏదో ఆలోచనా అటు, పోటులుగా నలిగిపోతున్న మనస్సు ముద్ర స్వర్గానుభూతి హే భగవాన్! కళ్ళకి నీరూ, హృదయానికి సంతోషం. ...అయ్యో! ఏవిటాని ఏవిటేని రః వైచిత్ర భావమేమిటయ్యో!

సాయంత్రం, కాబోయే కోడలిని చూడాలనిపించి వచ్చానని వచ్చిన విశ్వనాథంగారు ఆప్యాయంగా పలుకరించే వరకూ తేరుకోలేకపోయింది శ్రీనిధి.

త్రి.....గు.....ణ్! చురుకైన కళ్ళూ, మొహంలో ఆకర్షణా, పెదాలపై చిరునవ్వూ ...న్నో! కాదు.

ఇవేవీ కాదు ఉన్నదల్లా ఉన్నతమైన వ్యక్తిత్వం ఆ ఆభరణంతో అతను...ఆకాశమంత ఎత్తు ఎదిగి ఆమెకి కన్పించాడు ఆనందమో, ఆవేదనో తెలియని అద్వైతం.

ఆమె కళ్ళలో....గోరువెచ్చని తడి.

మూర్ఖత్వం తాలూకు కన్నీరో? ప్రేమ తాలూకు అమృతమో? అవి ఆరేలోగానే, పెళ్ళికి ముహూర్తాలు పెట్టుకున్నారు. ఆ తర్వాత దాదాపు ఆరునెళ్ళపాటు త్రిగుణ్ ని కలవలేదామె ఆ అవకాశం అతను తీసుకోవాలని ప్రయత్నించినా....ఆమె తప్పించుకుంది.

కానీ....తప్పనిసరయ్యే పరిస్థితి పెళ్ళయిన తొలిరాత్రి తప్పక వస్తుందని తెలుసు.

ఇప్పుడదొక్కటే....ఆమె కోరిక!!!


** ** **

''.....అవును! పెళ్ళి చూపుల రోజు డాబాపైన, నాకు చిన్నప్పుడే పెళ్ళయిందనీ, ఆ తర్వాత నా భర్త చనిపోయాడనీ, విధవనైన కన్యలా బతుకుతున్నానీ...మీకు చెప్పినవన్నీ అబద్ధాలే.''

ఊపిరి బిగించి వింటున్నాడు త్రిగుణ్ ఆరునెల్ల ముందు.....డాబాపై ఆమె చెప్పిన మాటలూ, నాటకం గుర్తొచ్చాయి. అతనికి కోపం రాలేదు. కానీ తన ప్రేమను ఆమె పరీక్షించిన తీరు మాత్రం విస్మయానికి గురిచేసింది.

''ఆ రోజున, మీ ప్రేమ గురించి చెప్పిన మాటలు నన్ను కదిలించిన మాట నిజం. అయితే రెండేళ్ళుగా మా బావ ప్రవర్తనా, బయట కొందరు మగాళ్ళ సెక్సువల్ హరాస్‌మెంటూ వల్ల పెరుగుతూ వచ్చిన మగాళ్ళ పట్లా, వారి ప్రేమ పట్ల ఏర్పడిన అసహ్యాన్ని వెంటనే తుంచుకోలేకపోయాను. అందుకే, మీ ఆ ప్రేమ ఎంత నిజమైందో తెల్సుకోవాలనే అవన్నీ కల్పించి చెప్పాను. ఒకవేళ మీది అంతటి గొప్ప ప్రేమే అయితే

## భాగ్యం



ఓ ప్రయివేటు నర్సింగ్‌హోం ఎదుట బోర్డులో ఇలా రాసి వుంది!

''మీ అనారోగ్యమే మా భాగ్యం!''

''అదేంటండీ అలారాసారు?'' అని సందేహంగా అడిగాడు పేషెంట్

''కరక్టే రాసాము. మీరు అనారోగ్యంగా వుంటే కదా మాకు గిరాకీ'' చెప్పాడా నర్సింగ్‌హోం ఆసామి

—ఎల్.ప్రఫుల్ల చంద్ర (ధర్మవరం)

నా గత జీవితానికి ప్రాధాన్యమీయరు లేదా మీది కేవలం 'స్వార్థప్రేమే' అయితే నన్ను తిరస్కరిస్తారు. నా మాటలకు మీరు మౌనంగా వెళ్ళిపోవడంతో....మీ స్వార్థప్రేమే అని నిశ్చయించుకున్నాను. కానీ, ఆ తెల్లవారి మీ నిర్ణయం నాన్న ద్వారా తెలిసాక ఆవేదనే రేగింది. తొందరపడి అపార్థం చేసుకున్నందుకు....నాపై నాకే...పిచ్చికోపం వచ్చింది....''

అతని భుజంపైకి వెచ్చటి తడిజారింది ఉలిక్కిపడ్డాడు త్రిగుణ్ ''ఏయ్ ఏమిటిది?'' ఖంగారుగా ఆమె కళ్ళు తుడిచాడు. ఆర్తిగా మళ్ళీ చెప్పింది శ్రీనిధి.

''ఆనందబాష్పాలు నా మూర్ఖత్వం ఇలానైనా వెళ్ళిపోనీండి ఆ తర్వాత ముహూర్తాలు పెట్టుకున్నాక కూడా నా మొండి నిర్ణయం మార్చుకోలేకపోయాను. ఏదో ఆశ మన పెళ్ళయ్యేలోగా ఏదో ఒక సంఘటనతో మీ మనసు మారి మీ నిజస్వరూపం బయటపడ్తుందనే దురాశ అందుకే, నన్ను కలవాలని మీరెన్నోసార్లు ప్రయత్నించినా...నేనే తప్పించుకున్నాను. కానీ, నాది తొందరపాటు అభిప్రాయమేనని, ఈ రోజు ఉదయం మీరు తాళికడ్తుంటేనే తెలిసింది నేను మూర్ఖురాల్ని కేవలం నా ఒపీనియనే నిజమన్న అవివేకంతో మీతో అబద్ధాలు చెప్పి మోసం చేసినందుకూ, బాధించినందుకూ ...నన్ను...మన్నించండి '' కన్నీళ్ళతో ఒకసారి భర్తకేసి చూసి తలదించుకుంది.

ప్రేమగా భార్య ముంగురులు సవరిస్తూ చెప్పాడు త్రిగుణ్ ''ఛ! ఇంత చిన్నవిషయానికి ఏడవడమెందుకు? నా ప్రేమలో అప్పుడూ, ఇప్పుడూ కూడా ఏ మార్పూ లేదు, ఉండదు కూడా''.

దిగ్గున తలెత్తి చూసింది శ్రీనిధి. మానసవీణని ప్రేమ వేలితో మీటితే....సంతోషరాగం వచ్చిన భావం.

ఆమె కన్నీరు తుడిచి చెప్పాడు ''యస్! ఆ రోజు నేను ముభావంగానే వెళ్ళిపోయాను. కలలో కూడా ఊహించని, నువ్వు చెప్పిన నీ గతం...నన్ను పిచ్చివాణ్ణి చేసింది. ఆ స్థితిలో నాకెందుకో, ఒంటరిగా గడపాలనిపించింది అందుకే అక్కడ ఉండలేకపోయాను. అంతే! నీతో జీవితాన్ని పంచుకోవడం తప్ప నా ప్రేమ, నీ శరీరం కోసం కాదు నేను ఆనందంలో ఉన్నప్పుడూ, నువ్వు బాధలో వున్నప్పుడూ నాకు నువ్వేమీ కాకపోవడం స్వార్థమయితే.... నా చిన్ని ఆనందాన్ని, నీ చిన్ని బాధని కూడా నీతో నేను పంచుకోగల్గడమే నిజమైన ప్రేమ.''

వదిలే ఊపిరితోపాటే ఎక్కడ విడిపోతామోనన్న భయంతో అన్నట్టు, అతని చేతిని బిగించి పట్టుకుందామె.

''శ్రీ! ఏ కారణమూ లేకుండా పుట్టేది ప్రేమ కాదు. మన ఆనందానికి ఎదుటివారు కారణమవడంతో పుట్టేదే ప్రేమ. ఆ తృప్తినీ, ఆనందాన్నీ...మగడిగా, మగాడిగా జీవితాంతం నీ నుండి పొందుతాను. ఇంతకన్నా నాకింకేం కావాలి?''

ముగింపు:

నిశ్శబ్దం తర్వాత.....

''నాపై నిజంగా కోపం లేదు కదూ ? అడిగింది శ్రీనిధి.

''లేదు వచ్చిపోయిన మా నాయనమ్మ

మీ దొట్టు.....

ఫక్కున నవ్విందామె సన్నజాజులు చిన్నగా జారిన సవ్వడి. హఠాత్తుగా ప్రశ్నించాడతను. "అయితే, ఇక నా రెండో నాలిక్కి పనిచెప్పాల్సిన అవసరం లేదన్నట్టేగా?" అంటూ. ఎత్తి ఆశ్చర్యంగా చూసిందామె.

"రెం....డో నాలికా?" తలమాత్రం ఎత్తి ఆశ్చర్యంగా చూసిందామె.

"అదేనోయ్! ఒకసారి నువ్వేగా అన్నావు. 'మా మగాళ్ళకి రెండు నాలుకలుంటాయి ఒకటి....మాకోసమైతే, రెండవది...ఆడవారి కోసం' అని".

ప్రేమ సహిత కోపంతో చూసి....!!కాదు! కాదు!" హఠాత్తుగా కదిలి, అతన్ని లతలా అల్లుకుపోతూ చెప్పిందామె. "మగాళ్ళకే....ఉహూ!

కాదు!!


మనుషులకి రెండు నాలుకలుంటాయి..

మొదటిది....తమకోసమైతే,

రెండవది....తాము ప్రేమించిన వారికోసం" అని ఆ తర్వాత...

ష్! నిశ్శబ్దం!!

వారికీ, మనకీ మధ్య మనం ప్రేమించిన వారు ఒక్కటిగా ఉన్నారు!!!



డిజైన్: ఆర్. తారాబాలకృష్ణ (హైదరాబాద్)